క్లుప్తంగా

సొసైటీల ద్వారా రైతులకు విస్తృత సేవలు

కాళ్ల: సొసైటీల ద్వారా రైతులకు విస్తృత సేవలు అందిస్తున్నామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. కోపల్లె సొసైటీని గురువారం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులు, పురుగు మందులు, రుణాలు,ఆక్వా ఫీడ్, ఇంటి రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. సొసైటీ పరిధిలోని రైతులకు మరిన్ని సేవలందించాలని త్రిసభ్య కమిటీ చైర్మన్ వేగేశ్న జయరామకృష్ణంరాజు, సీఈవో సాయి గీతలకు సూచించారు. జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, దంతులూరి కోటేశ్వరరాజు, మండల పార్టీ కన్వీనర్ గణేశ్న రాంబాబు పాల్గొన్నారు.

అభయాంజనేయుడిపై రవి కిరణాలు

ఆకివీడు: స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంలోని అభయాంజనేయ స్వామివారి విగ్రహాన్ని గురువారం సూర్యకిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను అర్చకులు మొవ్వా పవన్ నిర్వహించారు. రవి కిరణాలు తాకడంతో స్వామి వారి విగ్రహానికి మరింత శక్తి వస్తుందని ఆయన చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

టెన్త్ సైన్స్ పరీక్షకు 14 మంది గైర్హాజరు

కాళ్ల: మండలంలో పదో తరగతి పరీక్షల్లో భాగంగా గురువారం నిర్వహించిన సైన్స్ పరీక్షకు 14 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈవో ఎం.రవీంద్ర చెప్పారు. కాళ్ల హైస్కూల్లో 230 మందికిగాను ఒక విద్యార్థి, కోపల్లెలో 207కిగాను నలుగురు, కలవపూడిలో 103కిగాను నలుగురు, ఏలూరుపాడు జడ్పీ హైస్కూల్లో 193 మందికిగాను ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మండలం మొత్తం 733 మంది హాజరుకావాల్సి ఉండగా 719 మంది పరీక్ష రాసినట్లు వివరించారు.

ఆర్‌బీకేలను తనిఖీ చేసిన ఆర్డీఓ దాసి రాజు

భీమవరం అర్బన్: దాళ్వా మాసూళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో తాడేరు, తుందుర్రు గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలను ఆర్డీఓ దాసిరాజు తనిఖీలు చేశారు. ధాన్యం మాయిశ్చరైజర్ మెషిన్ పరిశీలించి ధాన్యాన్ని సేకరించే విధానాన్ని సిబ్బందిని అడిగారు. పలు పరికరాలను పరిశీలించి వాటి ఉపయోగాలను సిబ్బందిని అడిగి వారి నుంచి సమాధానాన్ని రాబట్టారు. సెంటర్‌లో పలు రికార్డులు పరిశీలించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ వై.రవికుమార్, సొసైటీ బ్యాంకు సెక్రటరీ నందమూరి వెంకట సుబ్బారావు, వ్యవసాయ అధికారులు ఉన్నారు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో 227 మందికి ఉద్యోగాలు

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ సెలెక్షన్స్‌లో మొత్తం 227 ఉద్యోగాలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.జగపతిరాజు చెప్పారు. గురువారం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించిన సందర్భంగా వివరాలను వివరించారు. కంప్యూటర్ సైన్స్ ఫైనలియర్ విద్యార్థినులు పులపర్తి జాహ్నవీ రూ.29.5 లక్షల వార్షిక వేతనంతో మార్గాన్ స్టాన్లీ సంస్థకు, తలుపుల నదియా భాను రూ.25.5 లక్షల వార్షిక వేతనంతో అమెజాన్ సంస్థలో సపోర్ట్ ఇంజినీర్‌గా ఎంపికై నట్లు చెప్పారు. జాహ్నవికి కళాశాలలో చదువుతున్న సమయంలోనే నెలకు రూ.87 వేల వేతనం, నదియాభానుకు రూ.50 వేలు వేతనంతో ఆరు నెలల పాటు ఇంటర్న్‌షిప్ అందిస్తాయన్నారు. అలాగే తమ కళాశాల విద్యార్థులు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో 123 మంది, సివిల్ ఇంజనీరింగ్‌లో 104 మంది ఉద్యోగాలు పొందారని జగపతిరాజు వివరించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డీన్ కేఆర్ సత్యనారాయణ, వి.చంద్రశేఖర్, బీహెచ్‌వీఎస్ రామకృష్ణంరాజు పాల్గొన్నారు.

నకిలీ విలేకరిని అరెస్ట్ చేయాలని ధర్నా



గొరగనమూడిలో ధర్నా చేస్తున్న దృశ్యం

పాలకోడేరు: గొరగనమూడిలో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ, అశాంతిని రేకెత్తిస్తున్న నకిలీ విలేకరిని అరెస్ట్ చేయాలని కోరుతూ గ్రామస్తులు, సర్పంచ్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. అనంతరం భీమవరం డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. సంకెళ్ల రాంబాబు అనే యువకుడు ఓ ఛానెల్ ప్రతినిధిగా చెప్పుకుంటూ, ప్రజాప్రతినిధులపై ఫిర్యాదు చేస్తున్నాడని, సమాచార హక్కు చట్టాన్ని అడ్డు పెట్టుకుని గ్రామంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ఇతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 11 ఉన్నాయని, ఇతనిపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో ఎంపీపీ చంటిరాజు, సర్పంచ్ శివాజీ రాజు, మాజీ సర్పంచ్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికీ మా నమ్మకం నువ్వే జగనన్నా

ఉండి: మాకు ఎప్పటికీ నువ్వే మా నమ్మకం జగనన్న అంటూ ప్రజలు నినాదాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. జగన్ చేసిన సంక్షేమ పథకాల వివరాలను ప్రతి కుటుంబానికి తెలియజేస్తూ వారు పొందిన లబ్ధి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వం చేసిన మేలు, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తేడా చూడాలంటూ వివరిస్తున్నారు. ఐదు ప్రశ్నలతో కూడిన సర్వే నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. అలాగే గృహ యజమానుల అనుమతితో నువ్వే మా నమ్మకం జగన్ అనే స్టిక్కర్‌ను అతికిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు,ఉండి అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, సీనియర్ నాయకులు కరిమెరక శివ నాగరాజు, గుండాబత్తుల సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ వర్రే పైడియ్య, చవ్వాకుల మహేష్, వర్రే నాగబాబు, రత్నకుమారి, సూరవరపు వెంకటాచార్యులు, జిల్లెళ్ళ నిర్మలకుమారి పాల్గొన్నారు.

మంచి చేసి సెల్ఫీలు దిగాలి

ఉణదుర్రులో గురువారం నిర్వహించిన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్దిదారులతో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జీ సుందర్‌కుమార్ తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు సెల్ఫీలు దిగారు. చంద్రబాబు, మోసగాళ్లైన అతని అనుచరులు ప్రజలను మళ్లీ మోసం చేయాలని తాము చేయని పనులను తామే చేసినట్టు సెల్ఫీలు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు మంచి చేసి సెల్ఫీలు దిగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారన్నారు. చంద్రబాబు కూడా తాను అధికారంలో ఉండగా చేసిన మంచిని చూపిస్తూ సెల్ఫీలు దిగాలని ఆయన సూచించారు. గృహసారథులు కడిమి రమణ, నాగ సూరి, రూప పాల్గొన్నారు.



బేతపూడిలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ పేరిచర్ల



ఉండిలో ఓ లబ్ధిదారుడి కుటుంబంతో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇంటింటా ప్రజలు స్వాగతిస్తున్నారు

ఆకివీడు: వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో ఆదరణ ఉండటం వల్లే ప్రతి ఇంటా స్వాగతిస్తున్నారని, స్టిక్కర్లు అతికించేందుకు ముందుకు వస్తున్నారని నగర పంచాయతీ వైస్‌చైర్మన్, జేఏసీసీ కన్వీనర్ పువ్వాల పండు చెప్పారు. స్థానిక 1వ వార్డులోని గాంధీనగర్‌లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు పొందిన ప్రజలే కాకుండా అన్ని వర్గాల ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకి అధికంగా ఉందని చెప్పారు. మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎన్నో పేద కుటుంబాల్లోని యువతీ యువకులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యారని చెప్పారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్న జగనన్న పరిపాలన మరి కొన్నేళ్లు కొనసాగించేలా ప్రజల మద్దతు లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో గృహసారథులు, వలంటీర్లు, అందే రాజబాబు, కల్యాణి, బొండాడ రాజు, పంపన శ్రీధర్, రాజనాల బాలాజీ పాల్గొన్నారు.

మోగల్లులో..

పాలకోడేరు: మోగల్లులో ఎంపీటీసీ సభ్యురాలు కాటూరి శాంతకుమారి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరించారు. శాంతకుమారి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగనన్న ఇచ్చిన హామీలన్నింటినీ 95 శాతం మేర అమలు చేయడమే కాక ఇవ్వని హామీలను సైతం నెరవేర్చారన్నరు. ప్రభుత్వ పథకాల లబ్ధిని పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగనన్న పాటు పడుతున్నారని, ఆయనకు మనమంతా మద్దతు ఇవ్వాలని కోరారు.

ఏ ఇంటికి వెళ్లినా కుటుంబసభ్యుల్లా ఆదరిస్తున్నారు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. బేతపూడిలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీపీ, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు హాజరయ్యారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీలను 98 శాతానికి పైగా సీఎం వైఎస్ జగన్ అమలు చేసి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఏదో రూపంలో ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చి వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో ఏ ఇంటికి వెళ్లినా పార్టీ నాయకులను కుటుంబ సభ్యునివలె చూస్తున్నారన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, బుంగా ప్రహ్లాదుడు, కడియం వెంకటేశ్వరరావు, కొట్టి శివకుమార్, కురేళ్ల నాగేశ్వరరావు కేసనపల్లి మోహన్‌రావు, మల్లుల సాంబయ్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రజలు బాసటగా నిలవాలి

వీరవాసరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాలను మండల వ్యాప్తంగా గురువారం 7వ రోజు ఉత్సాహంగా ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. గ్రామ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో కోలాహలంగా వాడవాడలా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు గ్రామ గ్రామాన ప్రజలంతా మద్దతు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలు , సమస్యలను అడిగి తెలుసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. మండల కేంద్రమైన వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణితివాడ, మడుగు పోలవరం , నేలపోగుల, తోలేరు, అండలూరు, నవుదూరు, బలుసుగొయ్యలపాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లివారిపాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు ,పెరికిపాలెం, బొబ్బనపల్లి మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, గెడ్డం భారతి, చికిలే మంగతాయారు, ఇళ్ల పూర్ణ బాలభారతి, పంజా ప్రసాద్, బీశెట్టి లక్ష్మి, నేతలు జ్ఞాన సుందరరాజు, గడ్డం భాస్కరరావు, పంజా జానకి రామయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి, నూకల కనకారావు, వేగేశ్న వర్మరాజు, నాగరాజు శ్రీనివాసరాజు, కోడే అప్పారావు, కోడే వరలక్ష్మి పాల్గొన్నారు.



ఉణుదుర్రులో లబ్ధిదారులతో సెల్ఫీ దిగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆకివీడు గాంధీనగర్‌లో ఓ ఇంటి యజమానికి స్టిక్కర్ ఇస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మోగల్లులో ఓ వృద్ధురాలికి జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎంపీటీసీ సభ్యులు శాంతకుమారి



బొబ్బనపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రైతులకు పవర్ టిల్లర్ల పంపిణీ



యండగండిలో పవర్ టిల్లర్లను రైతులకు అందిస్తున్న పీవీఎల్

ఉండి: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం యండగండిలో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో సబ్సిడీపై పవర్ టిల్లర్లను పీవీఎల్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులంతా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 40 శాతం సబ్సిడీతో పవర్‌టిల్లర్లు, కోతమెషీన్లు, ట్రాక్టర్లు అందజేస్తున్నారన్నారు. గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు విలువైన సమాచారం అందించడంతో పాటు విపత్తులు సంభవించి పంటనష్టం జరిగితే ఆఘమేఘాలపై పంటనష్టాన్ని అంచనావేయడం, ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రూ.13,500 సొమ్మును రైతులకు అందించి వారిని ఆదుకుంటున్నారన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు రైతులకు సబ్సిడీపై 60 పవర్ టిల్లర్లు, 3 పెద్ద ట్రాక్టర్లు, 2 కోత యంత్రాలు అందించామన్నారు. పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- కోపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం

కాళ్ల: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. కోపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజు గురువారం ఎంపీపీ పెనుమత్స శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గతంలో పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో వారి ఖాతాల్లోకి నేరుగా సంక్షేమ ఫలాల లబ్ధి అందిస్తున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా మహిళలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో ఏ ఒక్కరి చదువు ఆగకూడదనే ఆలోచనతో అమ్మఒడి పథకంతో విద్యార్థుల చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. ప్రతి పేదవాడు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు వైద్యం అందించడమే కాకుండా సీఎం సహాయనిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నారన్నారు. కులమతాలకు అతీతంగా పార్టీ రహితంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకే జమ చేయటం దేశ చరిత్రలోనే లేదన్నారు. కోపల్లె గ్రామాభివృద్ధికి, డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు కల్యాణ మండప నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. స్థానికంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి గాని, పార్టీ నాయకులు దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు పూర్తిస్థాయిలో వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, పెనుమత్స విశ్వనాథరాజు, కోపల్లె, కలవపూడి సొసైటీల అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పెనుమత్స ప్రసాద్‌రాజు, గణేశ్న రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు లంక భవాని ప్రసాద్, దంతులూరి కోటేశ్వరాజు, కూచింపూడి లక్ష్మీపతి రాజు, సాగిరాజు హరి వర్మ, గుండు నాగేశ్వరరావు, రుద్ర వెంకటరావు, పెనుమత్స రంగరాజు పాల్గొన్నారు.



కోపల్లెలో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

నేడు కోపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం

కాళ్ల: మండలంలోని కోపల్లెలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు గురువారం చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమనికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొనాలన్నారు.

ఘనంగా పోలేరమ్మ జాతర



కాళ్లకూరులో కొలువుతీరిన అమ్మవారు

కాళ్ల: కాళ్లకూరులో వేంచేసియున్న గ్రామదేవత పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు గురువారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 150 ఏళ్ల పైబడి చరిత్ర కలిగిన అమ్మవారి జాతరకు జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం అమ్మవారి ఆలయం వద్ద జాతర ముగింపు సందర్భంగా అఖండ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మహనీయుల జీవితాలు యువతకు ఆదర్శం

ఆకివీడు: సంఘ సంస్కర్తల జీవితాలను నేటితరం విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కే.సుజాత పిలుపునిచ్చారు. దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంఘ సంస్కర్తలు బాబూ జగ్జీవన్‌రామ్, జ్యోతిరావ్ పూలే, బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. కులమతాలకతీతంగా విద్యార్థులు సమాజ సేవ కోసం పాటుపడాలన్నారు. అధ్యాపకులు ఓగేశ్వరరావు, కె.ఆనంద్‌కుమార్, సీహెచ్ విజయ్ అనిల్‌దాయి పాల్గొన్నారు.

శివకోటి నామాల ప్రతులు సిద్ధం

సాక్షి, భీమవరం: భీమవరం పరిసర ప్రాంతాలకు చెందిన రమణ మహర్షి భక్తులు 50 లక్షల అరుణాచల శివకోటి నామాల ప్రతులను పూర్తి చేశారని సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు గురువారం చెప్పారు. శివకోటి నామాల ప్రతులను అరుణాచల క్షేత్రంలోని స్తూపంలో నిక్షిప్తం చేయడానికి సిద్ధం చేశారన్నారు. ప్రతులతోపాటు అన్నదానానికి రూ.1.50 లక్షలు విరాళం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేటి నుంచి వెంకన్న కల్యాణ బ్రహ్మోత్సవాలు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి మందిరంలో ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు స్వామివారి 12వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల చెప్పారు. గురువారం ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను వారు ఆవిష్కరించారు. 14న స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె చేయడం, 15న ఉదయం ధ్వజారోహణ, ఊంజల్ సేవ, ఉయ్యాల కైంకర్యం, సాయంత్రం కల్యాణ మహోత్సవం, 16న గరుడోత్సవం, 17న అష్టముఖ గండ భేరుండ లక్ష్మీ నరసింహ హోమం, 18న ధన్వంతరీ హోమం, సాయంత్రం స్వామివారి రథోత్సవం, 19న ఊంజల్ సేవ, 20న ద్వాదశరాధన, 21న అన్న కూటోత్సవం, అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ పి ప్రశాంతి, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, మంతెన రామరాజు తదితర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. జానపాటి మధు, కడలి వెంకటేశ్వరరావు, పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు, సయ్యపురాజు సూర్యనారాయణ రాజు, ఫణి, కేవీఎస్ భాస్కరరావు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నేడు వామపక్షాల బహిరంగ సభ

సాక్షి, భీమవరం: కేంద్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రకాశంచౌక్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీల పట్టణ కార్యదర్శులు చెల్లబోయిన రంగారావు, బి.వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం నుంచి ఈ నెలాఖరువరకు ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర నాయకుడు రావుల రవీంద్రనాథ్, సీపీఎం రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.

విజయవాడ రూట్‌లో స్టేజీల పెంపు

భీమవరం (ప్రకాశం చౌక్): విజయవాడ రూట్‌లో శనివారం నుంచి మూడు స్టేజీలను పెంచినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ గిరిధర్‌కుమార్ చెప్పారు. గురువారం ఆయన మాట్లాడుతూ మానికొండ, కంకిపాడు బైపాస్, ఆటోనగర్ స్టేజీలలో బస్సులను ఆపి ఎక్కించుకోవడం, దింపడం చేయాలని తమ సిబ్బందికి తెలియజేశామన్నారు. కావున ప్రయాణికులు వీటిని ఉపయోగించుకోవాలని కోరారు.

నేడు అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు

ఉండి: రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించేందుకు మండల వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఉణదుర్రు, ఆరేడు, ఎన్నార్పీ అగ్రహారం గ్రామాల్లో నిర్వహించే జయంతి, సేవా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్య అతిథిగా పాల్గొననున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు.

నేడు సేవా కార్యక్రమాలు

పాలకోడేరు: మండలంలోని రాయిపేట, శృంగవృక్షం గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పాల్గొంటారన్నారు.

మే 13న భీమవరంలో జాతీయ లోక్ అదాలత్

సాక్షి, భీమవరం: లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు మే 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, భీమవరం మూడో అదనపు న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీపడదగిన సివిల్, క్రిమినల్, ప్రీలిటిగేషన్ కేసులతో పాటు విద్యుత్, నీటి బిల్లులకు సంబంధించిన కేసులను కక్షిదారులు పరిష్కరించుకోవచ్చునని జడ్జి శ్రీసత్యాదేవి తెలిపారు.